బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు

పోటీలను ప్రారంభిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోవర్ధన్

సూర్యాపేటలీగల్, ఆగస్టు 6 : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సూర్యాపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు నిర్వహిస్తున్న క్రీడాపోటీలను సోమవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.గోవర్ధన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ శ్యాం, సీనియన్ సివిల్ జడ్జి శ్రీవాణి, జూనియర్ సివిల్ జడ్జి కె.సురేశ్, జె.ప్రశాంతి, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సుదర్శన్‌రెడ్డి, మల్లయ్య, చంద్రమౌళి, న్యాయవాదులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

కల్యాణలక్ష్మి చెక్కును అందిస్తున్న తానీల్దార్ సైదులు

నేరేడుచర్ల, ఆగస్టు 6 : మండలంలోని పలువురు లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభు త్వం మంజూరు చేసిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను మంగళవారం తానీల్దార్ సైదులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 38 మందికి కల్యాణలక్ష్మి, ఆరుగురికి షాదీముబారక్ చెక్కులు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు చిన్నవెంకట్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

చోరీ కేసులో నిందితులకు రిమాండ్

నేరేడుచర్ల, ఆగస్టు 6 : ట్రాక్టర్‌ను వెంబడించి డ్రైవర్‌ను కొట్టి అతడి వద్ద నుంచి డబ్బులు ఎత్తుకెళ్లిన ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు తెలిపారు. మండళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి మండలం అభంగాపురం గ్రామానికి చెందిన షేక్. సోహెల్ గత నెల 31న ట్రాక్టర్‌పై నేరేడుచర్ల మీదుగా పెన్‌పహాడ్ మండలం అనాజిపురం గ్రామానికి వెళ్తున్నాడు. పెంచికల్‌దిన్న గ్రామానికి చెందిన సిద్దపంగ నరేశ్, ఫత్తెపురం గ్రామానికి చెందిన సిద్దపంగు అజయ్‌కుమార్ కారుతో ట్రాక్టర్‌ను అడ్డగించారు. ట్రాక్టర్ డ్రైవర్‌పై దాడి చేసి సెల్‌ఫోన్ పగులగొట్టారు. అతడివద్ద ఉన్న రూ.20వేలను ఎత్తుకెళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు కల్లూరు గ్రామ శివారులో ఉన్న నిందితులను అరెస్ట్ చేశారు. నిందితులిద్దరూ తాము దొంగిలించిన నగదులో రూ.11వేలు జల్సాలకు ఖర్చు పెట్టగా మిగిలిన రూ.9వేలతో పాటు కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వారిని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. ఆయన వెంట ఎస్ఐ రవీంద్రనాయక్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

అర్హులందరికీ రుణ మాఫీ వర్తింపజేయాలి

- సీపీఐ జిల్లా నాయకుడు వెంకటేశ్వర్లు

కెనరాబ్యాంక్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న రైతులు

నేరేడుచర్ల, (గరిడేపల్లి) ఆగస్టు 6 : అర్హులైన రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పోకల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని కల్మెల్‌చెరువు గ్రామంలోని కెనరా బ్యాంక్ ఎదుట రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా మంది రైతుల రుణాలు మాఫీ కాక పోవడంతో వారు వ్యవసాయ పనులు మానుకొని బ్యాంకులు, రాజకీయ నాయకుల చుట్టూ తిరగాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఎలాంటి షరతులు లేకుండా రూ.2 లక్షల వరకు రైతుల రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు, రైతులు పాల్గొన్నారు.

చెక్‌డ్యామ్‌లో మునిగి మత్స్యకార్మికుడు మృతి

మోతె, ఆగస్టు 6 : పాలేరు వాగుపై నిర్మించిన చెక్ డ్యాంలో చేపల వేటకు వెళ్లిన మోతె మండలం సర్వారం గ్రామానికి చెందిన రావుల నరసయ్య (50) మంగళవారం నీటిలో మునిగి మృతి చెందాడు. మండలంలోని రాముని తండా వద్ద ఉన్న చెక్ డ్యామ్‌లో చేపలు పట్టేందుకు వెళ్లిన నరసయ్య వల వేస్తుండగా ప్రమాదవశాత్తుగా జారి పడిపోయాడు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో వల అతడిని చుట్టుకొని లేవలేక పోయాడు. దాంతో నీటిలో మునిగి మృతి చెందాడు. మృతుడికి భార్య, కూతురు ఉన్నారు. భార్య లక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ యాదవేందర్‌రెడి తెలిపారు.

బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఓం నమో నారాయణ బిల్డింగ్ 1st ఫ్లోర్ Near భమ్మం X రోడ్, కోదాడ, 08683-253033, 253032

బంగారు నగల వేలము ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయుట ఏమనగా! మా బ్యాంకు ద్వారా బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణములు ఎన్నినోటీసులు పంపిననూ దిగువ తెలిపినవారు తమ బాకీలను చెల్లించియుండలేదు. ఋణము చెల్లించవలసిన కాలము గతించినందున మా కేంద్ర కార్యాలయము వారి ఉత్తర్వుల మేరకు, సదరు బంగారు నగలు ది. 20.08.2024, మంగళవారం సాయంత్రం గం॥3-00 లకు మా బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలము వేసి వారి పేరునయున్న బకాయిలకు జమ కట్టుకొనబడును. వేలములో పాల్గొనదలచినవారు ది. 20.08.2024 మద్యాహ్నం 1-00 గం॥లోపు రూ. 10,000/-లు అడ్వాన్సుగా చెల్లించవలయును. ఎట్టి కారణము చూపకనే వేలమును రద్దు చేయుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. వేలము వేసినా బకాయిలు రద్దుకాని యెడల వారిపై చట్టరీత్యా తగుచర్య తీసుకొని, మిగిలిన బకాయిలను వసూలు చేయబడును. మరు వేలము తదితర ఖర్చులు వారి ఖాతాలకువ్రాయబడును. ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది. నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికాముఖంగా చివరిగా తెలియజేయటమైనది.

క్ర. సం.	లోన్ నెంబరు	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	తూకం మొత్తం గ్రాములో
1	574277610009267 574277610009252	అజీద్ మహ్మద్, 4-52/4 గణేష్ నగర్, సబ్‌స్టేషన్ ప్రక్కన, కోదాడ, సూర్యాపేట (జిల్లా), తెలంగాణ.	85.4 6.1
2	574277610008237 574277610006498	ఎరుగు సురేష్, 6-72, గుడిబండ, కోదాడ, సూర్యాపేట (జిల్లా).	4.3 4.0

తేది: 06-08-2024 సం/- శాఖాధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

పోయినవి
మిరియాల సంతోషి భవాని, భర్త: శోభన్‌బాబు, ఇ.నెం. 3-93, వెంకపల్లి గ్రామం నూతన్‌కల్ మండలం సూర్యాపేట జిల్లా అను పేరుతో గల చివ్వెంల మండలం కుడకుడ రెవిన్యూ పరిధిలో సర్వే నెంబర్ 354లో 121 గజాల డాక్యుమెంట్ నెంబర్ 613/2019కి సంబంధించిన లింక్ డాక్యుమెంట్స్ 8185/2011, 9541/2008లు పోయినవి. దొరికినవారు సంప్రదించగలరు. సెల్: 9581059667.

WANTED
★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325783-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

రూ. 4 లైన్లకు 200/-
ప్రతి అదనపు లైనుకు 50/-
Note. 3+1 Scheme Available
Minimum 4 Lines.
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ

జయశంకర్‌సార్ ఉద్యమ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి

- అదనపు కలెక్టర్ బీఎస్ లత
- జిల్లా వ్యాప్తంగా జయశంకర్‌సార్ జయంతి

సూర్యాపేట : జయశంకర్ సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్ బీఎస్ లత

సూర్యాపేటటౌన్ : జయశంకర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, అధికారులు, నాయకులు

సూర్యాపేట, ఆగస్టు 6 : తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ అని, ఆయన పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని అదనపు కలెక్టర్ బీఎస్ లత అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాన్ ముల్కీ ఉద్యమం, 1969 తెలంగాణ ఉద్యమం, మలిదశ తెలంగాణ ఉద్యమంలోనూ ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు శంకర్, కిషన్, లత, శ్రీనివాస్‌రావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ హేమామాలిని, శ్రీలత, పద్మారావు పాల్గొన్నారు.

- సూర్యాపేటటౌన్ : సూర్యాపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జయశంకర్‌సార్ చిత్రపటానికి సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ పూలమాల వేసి నివాలులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, గ్రంథాలయ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, పార్టీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు సవరాల సత్యనారాయణ, బూర బాలసైదులు, మాజీ ఎంపీపీ నెమ్మాది భిక్షం, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆకుల లవకుశ, పెన్‌పహాడ్ మండల ప్రధాన కార్యదర్శి బత్తుల ప్రసాద్, నాయకులు అనిల్‌రెడ్డి, దేశగాని శ్రీనివాస్, మీనయ్య, కట్ల మురళి, చింటు, అంజమ్మ, మున్సిపల్ డీఈ సత్యరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, అధికారులు ప్రసాద్, గౌస్, మస్కాపురం సురేశ్, సిబ్బంది పాల్గొన్నారు.
- సూర్యాపేట(ఆత్మకూర్.ఎస్) : ఎంపీడీఓ కార్యాలయంలో జయశంకర్‌సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీడీఓ ఎండీ హసీం, ఎంపీఓ బీస్ రాజేశ్, ఏపీఎం మంజిర, ఏపీఓ ఈశ్వర్ పాల్గొన్నారు.
- కోదాడ రూరల్ : కోదాడ బాలుర ఉన్నత పాఠశాల వద్ద ఉన్న జయశంకర్‌సార్ విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల, డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కేఆర్ఆర్ కళాశాలలో, ఎంఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో జయశంకర్‌సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు అనంతారపు బ్రహ్మం, కౌన్సిలర్లు ఎస్‌కే మదార్, షఫీ, ఖాజబాయ్,మేదర లలిత, పాలకి సురేశ్, మెత్కూరి వీరభద్రం, పోలోజు విద్యాచారి, ఏసయ్య, చెన్నమల్లు నర్సింహాచారి, వెంకటనారాయణ, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.
- నడిగూడెం : ఎంపీడీఓ ఇమామ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయనాయక్ ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండల పరిషత్ అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.
- నేరేడుచర్ల : మున్సిపల్ కార్యాలయంలో, జడ్పీహెచ్ఎస్‌లో జయశంకర్‌సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరితా సైదిరెడ్డి, కమిషనర్ అశోక్‌రెడ్డి, హెచ్ఎం బట్టు మధు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- నూతనకల్ : ఎంపీడీఓ కార్యాలయంలో జయశంకర్‌సార్ చిత్రపటానికి ఎంపీడీఓ సునీత, ఎంపీఓ శశికళ, ఉపాధి హామీ సిబ్బంది నివాళులర్పించారు.
- అర్వపల్లి : ఎంపీడీఓ కార్యాలయంలో జయశంకర్ సార్ చిత్రపటానికి ఎంపీడీఓ సందీప్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. సీనియర్ అసిస్టెంట్ నరసింహరాజు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.
- నాగారం : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి కె.మారయ్య, సూపరిండెంట్ ముత్తయ్య, ఏపీఓ రవి, అక్తర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో

కోదాడటౌన్ : తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా కన్వీనర్ ఎండీ మజహార్ ఆధ్వర్యంలో పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో జయశంకర్ సార్ చిత్రపటానికి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు షేక్ నయీమ్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణ యూత్ అధ్యక్షుడు షేక్ ఇమ్రాన్, నాయకులు మాదాల ఉపేందర్, కొక్కెర నాగేశ్వరరావు, కర్ల సుందర్‌బాబు, షేక్ ఖాజా, షేక్ అబ్బు, షేక్ ఆరీఫ్, షేక్ నాసిర్ పాల్గొన్నారు.

- తిరుమలగిరి(తుంగతుర్తి) : తుంగతుర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పార్టీ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, పట్టణాధ్యక్షుడు గోపగాని శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షుడు గునగంటి సంతోశ్, నాయకులు తకడమళ్ల రవికుమార్, గోపగాని వెంకన్న, యాకునాయక్, రాములు నాయక్, భిక్షంనాయక్, రవినాయక్, బిచ్చునాయక్ పాల్గొన్నారు.

కోదాడ రూరల్: జయశంకర్‌సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రమీల

కోదాడటౌన్ : జయశంకర్‌సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తుంగతుర్తిలో జయశంకర్‌సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తిరుమలగిరికి ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు

తిరుమలగిరి, ఆగస్టు 6 : తిరుమలగిరి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు కావాలనే స్థానికుల చిరకాల కోరిక నెరవేరడంతో వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కళాశాలను మంజూరు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, అందుకు కృషి చేసిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌కు మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

గవర్నర్‌ను కలిసిన వేణుగోపాల్‌రెడ్డి

గవర్నర్‌కు పుస్తకం అందిస్తున్న వేణుగోపాల్‌రెడ్డి

మఠంపల్లి, ఆగస్టు 6 : మఠంపల్లికి చెందిన వ్యక్తిత్వ వికాస నిపుణుడు, మైండ్ పవర్‌లో ప్రపంచ రికార్డు గ్రహీత తాటికొండ వేణుగోపాల్‌రెడ్డి మంగళవారం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మను మర్యాదపూర్వకంగా కలిశారు. రచయిత, జర్నలిస్ట్ విజయార్కె రాసిన నరేంద్ర మోదీ ప్రైడ్ ఆఫ్ ఇండియా పుస్తకంతో పాటు తాను రచించిన పీస్ ఆఫ్ మైండ్, ఒత్తిడిని జయించడం ఎలా వంటి పుస్తకాలను గవర్నర్‌కు అందించినట్లు ఆయన విలేకరులకు తెలిపారు.

చివ్వెంలలో భారీ వర్షం

చివ్వెంల,ఆగస్టు 6 : మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. వర్షాకాలం ప్రారంభమైన ప్పటి నుంచి భారీ వర్షాలు కురియక పోవడంతో రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోయే దశకు చేరాయి. చెరువుల్లో సైతం నీరు లేని పరిస్థితి నెలకొంది. మంగళవారం కురిసిన భారీవర్షంతో పంటలకు ప్రాణం పోసినట్లైంది.

పదోన్నతి పొందిన ఇన్‌చార్జి హెచ్ఎంకు సన్మానం

రమేశ్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

నేరేడుచర్ల, ఆగస్టు 6 : నేరేడుచర్ల ప్రాథమిక పాఠశాలలో ఇన్‌చార్జి హెచ్ఎంగా పని చేసి పదోన్నతిపై గుడుగుంట్ల పాలెం పాఠశాలకు బదిలీ అయిన ఒగ్గు రమేశ్‌ను మంగళవారం పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రాదమిక, జడ్పీహెచ్ఎస్ పాఠశాలల హెచ్ఎంలు చల్ల వెంకటేశ్వరరావు, బట్టు మధు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె నోటీసు

మోతె, ఆగస్టు 6 : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం ఒక్క రోజు సమ్మే నిర్వహించనున్నట్లు గ్రామ పంచాయతీ కార్మికులు మంగళవారం ఎంపీడీఓ ఆంజనేయులకు సమ్మె నోటీసును అందించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండలాధ్యక్షుడు బొమ్మగాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి నిర్వహించే సమ్మెలో కార్మికులు అందరూ పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చిట్యాల రవిచంద్ర, మండల ఉపాధ్యక్షుడు పొడపంగి లక్ష్మీనారాయణ, గౌరవ సలహాదారులు పరశురాములు, సైదులు, కార్మికులు పాల్గొన్నారు.

కేరళ వరద బాధితుల కోసం విరాళాల సేకరణ

అర్వపల్లి, ఆగస్టు 6 : కేరళలోని వయనాడ్ వరద బాధితుల సాయం కోసం సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వజ్జె శ్రీను, వెంకన్న, సరోజ, యాదగిరి పాల్గొన్నారు.

నడిగూడెం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా విజయనాయక్

బాధ్యతలు చేపట్టిన ప్రిన్సిపాల్

నడిగూడెం, ఆగస్టు 6: నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా డి. విజయనాయక్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పని చేసిన మన్నె సోమయ్య ఇటీవల పదవీ విరమణ పొందగా హాలియాలో పని చేస్తున్న విజయానాయక్ బదిలీపై ఇక్కడికి వచ్చారు. అధ్యాపకులు జానిపాషా, శ్రీధర్, కృష్ణ, మహేష్, ఈశ్వర్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

పారిశుధ్య కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి

- ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు

సమావేశంలో మాట్లాడుతున్న నాగరాజు

బొడ్రాయిబజార్, ఆగస్టు 6 : మున్సిపాల్టీలు, గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులను ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు బచ్చలకూరి నాగరాజు, నియోజకవర్గ ఇన్‌చార్జి బొజ్జ పరశురాములు మాదిగ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ టీఎస్ అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడుతున్నారని, అందుకు అనుగుణంగా సుప్రీంకోర్టు తీర్పునివ్వడంపై హర్షం వ్యక్తం చేశారు. పారిశుధ్య కార్మికుల్లో అధిక మంది మాదిగ, దాని ఉపకులాలకు చెందిన వారు పని చేస్తున్నారని, కరోనా సమయంలో వారు తమ ప్రాణాలను ఫనంగా పెట్టి సేవలు అందించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాల్వాయి పరశురాములు, రాష్ట్ర కార్యదర్శి కలకొండ ఆదినారాయణ, కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జి పొలంపల్లి శ్రీనివాస్, పిడమర్తి సంపత్, కనుక ప్రవీణ్, కందుకూరి నాగరాజు, కొమ్ము నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

దివ్యాంగురాలి హత్య కేసులో నిందితుడి అరెస్ట్

- వివరాలు వెల్లడించిన డీఎస్పీ రవి

సూర్యాపేటరూరల్, ఆగస్టు 6 : ప్రేమించి తొమ్మిదేండ్లుగా సహజీవనం చేసిన వ్యక్తి.. తనను పెండ్లి చేసుకోమని కోరిన దివ్యాంగురాలిని హత్య చేసినట్లు డీఎస్పీ రవి తెలిపారు. ఈ నెల 2న సూర్యాపేట మండలం జాటోతుతండాలో దివ్యాంగురాలి హత్య కేసును ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసినట్లు ఆయన వెల్లడించారు. మంగళవారం రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. జాటోతుతండాకు చెందిన ధరావత్ లాక్యా, లూది దంపతులకు ఆరుగురు కూతుర్లు, ముగ్గురు కుమారులు. చిన్న కూతురు రమ(37) పుట్టుకతోనే దివ్యాంగురాలు. లాక్యా దంపతులు 30 సంవత్సరాల క్రితమే మృతి చెందారు. రమకు తప్ప మిగతా వారికి వివాహాలయ్యాయి. రమ తండాలోనే ఒంటరిగా ఉంటూ ప్రభుత్వం అందిస్తున్న పింఛన్‌తో జీవనం సాగిస్తున్నది. తొమ్మిదేండ్ల క్రితం అదే తండాకు చెందిన జాటోతు నరేందర్ అలియాస్ నరేశ్‌తో పరిచయం ఏర్పడి ప్రేమగా మారింది. దాంతో ఇద్దరూ సహజీవనం చేస్తున్నారు. తనను పెండ్లి చేసుకోవాలని రమ నరేశ్‌ను కోరగా అతను నిరాకరించాడు. ఈ విషయంలో ఇద్దరి మధ్య మూడేండ్లుగా గొడవలు జరుగుతున్నాయి. సంవత్సరం క్రితం రమ పెద్ద మనుషులను ఆశ్రయించగా నరేశ్ రమకు కొంత నగదు ఇవ్వాలని, ఆమెతో దూరంగా ఉండాలని పెద్దలు తీర్మానించారు. ఇటీవల నరేశ్ పెండ్లికి సిద్ధం కాగా వచ్చిన సంబంధాల వారికి రమ ఫోన్ చేసి తమ ఇద్దరి మధ్య ఉన్న సంబంధం గురించి చెబుతున్నది. రమ వల్లే తనకు సంబంధాలు కుదరడం లేదని, ఆమెను అడ్డు తొలగించుకోవాలని నరేశ్ నిర్ణయించుకున్నాడు. ఈ నెల 2న రాత్రి రమ బయటకు రాగానే వెనుక నుంచి దాడి చేసి కింద పడేశాడు. అనంతరం గొంతు నులిమి హత్య చేశాడు. విచారణలో ఈ విషయాన్ని నరేశ్ అంగీకరించినట్లు డీఎస్పీ తెలిపారు. నరేశ్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. సమావేవంలో సీఐ సురేందర్‌రెడ్డి, ఎస్ఐ బాలూనాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలి

మహిళా సాధికారత జిల్లా కోఆర్డినేటర్ చైతన్య

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న చైతన్య

పాలకవీడు, ఆగస్టు 6 : ఆడపిల్లలు సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలని మహిళా సాధికారత జిల్లా కోఆర్డినేటర్ చైతన్య సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. విద్యార్థినులు సోషల్ మీడియాలో తమ ఫొటోలను అప్‌లోడ్ చేయవద్దని సూచించారు. సైబర్ నేరగాళ్లు ఫొటోలను మార్ఫింగ్ చేసే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఎస్ఓ సుజాత, రేవతి, తేజస్వి పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

సూర్యాపేటరూరల్, ఆగస్టు 6 : సూర్యాపేట మండలంలోని భోజ్యాతండాకు చెందిన నాగూనాయక్(32) మంగళవారం విద్యుదాఘాతంతో మృతి చెందాడు. నాగూనాయక్ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం ఇంటి వద్ద సంపులో ఉన్న మురుగు నీటిని మోటరు సాయంతో బయటికి తీస్తుండగా విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలి

బార్ అసోసియేషన్ డిమాండ్.. లాయర్లపై దాడులకు నిరసనగా విధుల బహిష్కరణ

కోదాడ టౌన్ : నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

కోదాడటౌన్, ఆగస్టు 6 : న్యాయవాదులపై వరుసగా దాడులు జరగడం ఆందోళన కరమని, న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని కోదాడ బార్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. జనగ